# సామాజిక వికాసానికై పనిచేద్దాం,రండి!

ప్రియమైన ............................................. గారికి, నమస్తే. 30-08-04

కొన్ని నిర్దిష్ట ఈయమాల ప్రకారం ప్రకృతిలోని ప్రతిదీ మార్పులకు గురవతుందని సైన్సు చెపుతోంది. మనం నివసించే సమాజం కూడా అందుకు అతీతం కాదు. పాల జీవితాల్లోనూ పాత సమస్యలు తీరితే కొత్త సమస్యలు వస్తూనే ఉంటాయి. ఆ సమస్యల నుంచి ప్రజలను తప్పించి సంక్షేమాన్ని కలిగించటానికి ప్రజా సంఘాలు ఉద్యమిస్తుంటాయి. ప్రతి ఉద్యమానికి కొన్ని మౌలిక లక్ష్యాలు వాటిని సాధించే మార్గాలు తప్పక ఉంటాయి. మారుతున్న సామాజిక పరిస్థితులను అంచనా వేసుకుంటూ అనువైన ఎత్తుగడలతో తమ లక్ష్యాల కు అవసరమైన మెరుగులు దిద్దుకుంటూ ఉద్యమించే సంఘాలు సజీవంగా ముందుకు పోతుంటాయి. అలా కాకుండా,అంతర్గత లోపాల ను, స్తబ్దతను,బలహీనతలను గుర్తించకుండా - ఒక వేళ గుర్తించినా – సవరించుకోలేని స్థితికి చేరిన సంఘాలు క్రమంగా సన్నబడుతూ పేరుకే పరిమితమైపోతున్న విషయం మనకు తెలుసు. మనం ఎంతో గాఢంగా అభిమానించేసంఘాలకే ఈ స్థితి దాపురించితే చూస్తూ ఉదాసీనంగా,బాధగా ఉండిపోవటమేనా?ఇన్నాళ్ళూ మనంపెంచిన అందమైనతోట మనకళ్ళముందే కృశించిపోతుంటే చూస్తూ ఊరుకుంటామా?

మూడుదశాబ్దాల ముందు నుంచీ మన రాష్ట్రంలో నాస్తిక, హేతువాద సంఘాలు ఉన్నాయి. ఏ పేర్లతో పనిచేసినా, అవి సాగించిన ప్రచారం, సాధించిన విజయాలు చాలా ఉన్నాయి. కులనిర్మూలన, మతవ్యతిరేకత,మూఢనమ్మకాల తొలగింపు మొదలైన అంశాలపై అ సంఘాలు చేపట్టిన కార్యక్రమాలు ప్రజల్ని ఉత్తేజపరిచాయి. అనేకమంది ప్రజా ఉద్యమకారులకు జన్మనిచ్చాయి. ఆనాటి ఆ ఉద్యమ ఘట్టాలను తీపిగుర్తులుగా చెప్పుకుంటూ నిర్వేదానికి గురవుతున్న వందలాది కార్యకర్తలు,అభిమానులు రాష్ట్రమంతటా నేటికీ ఉన్నారు. ఈనాటి అవసరాలకు తగినట్లు ఉద్యమాల్లో మార్పుల్ని చేపట్టి , మళ్ళీఉత్సాహంతోఆ సంఘాలు తమ పోరాటబరిలో నిలవాలని కోరుకునే వారెందరో ఉన్నారు. ప్రజా సమస్యల్లో కొన్నింటిని ఆ సంఘాలే పరిష్కరించగలవన్న బలమైన నమ్మకమే అందుకు కారణం. కానీ, ఆ ప్రజాభీష్టాన్ని తీర్చేందుకు ఆ సంఘాలు సిద్ధపడుతున్న జాడలు లేకపోవటం విచారకరం.

ఈ వాస్తవాన్ని గుర్తించిన మిత్రులంతా ఒకచోటచేరి,చేయగల కార్యాన్ని గురించి చర్చించాలని నిర్ణయించుకున్నారు. వారందరి తరఫున నేను మీకు ఈ లేఖ రాస్తున్నాను.

ప్రాచీన భారత భౌతికవాదులైన చార్వాకులవారసత్వానికి, బౌద్ధం ప్రవచించిన నైతిక, మానవీయ విలువల్ని జోడించి ,సైన్సు విజయాల వెలుగులో ఆధునిక మానవవాదం తో సామాజిక వికాసంకోసం ఒక ఉద్యమవేదికను నిర్మించాలన్నది మా అందరి ఆశయం. శాస్త్రీయ, సానుకూల దృక్పథాలతో, విశాలఆలోచనలు కలిగిన, నిర్మాణాత్మకపంథా లో పనిచేయటానికి ఆసక్తిగలవారందరికీ ఇదే మా ఆహ్వానం. ఆశయాలకు తగిన ఏ కొత్త పేరును సంఘానికి ఎవరు తెలిపినా పరిశీలించబడుతుంది.

## సమావేశం వివరాలు

వేదిక : జనవిజ్ఞాన వేదిక కార్యాలయం, గ్రీస్ ఛానల్ హౌస్ , ఖైరతాబాద్, హైదరాబాద్

సమయం: 12-09-04, ఆదివారం ,ఉదయం 9.00 గం. నుండి సాయంత్రం 4.00 గం, వరకు

ఎజండా : 1. కొత్తసంఘం స్వరూప స్వభావాలు 2. కొత్తసంఘం పేరు ప్రకటన 3. తాత్కాలిక ప్రణాళిక పై చర్చ 4. రాష్ట్ర, జిల్లా కన్వీనర్ల ఎంపిక 5. భవిష్యత్ కార్య ప్రణాళిక

వచ్చే మార్గం: సికిందరాబాద్ స్టేషన్ నుంచి 49 నం, బస్సు / కోఠి నుంచి అమీర్ పేటకు వెళ్ళే ఏ బస్సు ఎక్కి అయినా ఖైరతాబాద్ లో దిగవచ్చు. వివరాలకు: బి. సాంబశివరావు(040-23042528), ఎస్. విక్రమ్ (040-24344114),ఐ. మురళీధర్(040-31019191)

- ( బి. సాంబశివరావు సంతకం)

---

బి. సాంబశివరావు ,5-229, జె. పి. ఎస్. నగర్, మియాపూర్, హైదరాబాద్-50

*(ఇది మానవ వికాస వేదిక ఆవిర్భావ సమావేశానికి ఆహ్వాన పత్రం)*